ప్రభుత్వం ఏదైనా ప్రజా సంక్షేమమే మా కర్తవ్యం

- సీపీఐ ఆవిర్భావ వేడుకల్లో జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు

బొడ్రాయిబజార్, డిసెంబర్ 26 : ప్రభుత్వం ఏదైనా నిరంతరం ప్రజల మధ్య ఉండి వారి సమస్యలపై పోరాడడమే తమ కర్తవ్యమని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. సీపీఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక ధర్మభిక్షం భవన్‌లో జెండాను ఎగురవేసి మాట్లాడారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా అధిగమించి భారత కమ్యూనిస్టు పార్టీ ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అనంతుల మల్లీశ్వరి, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, నాయకులు దంతాల రాంబాబు, బొమ్మగాని శ్రీనివాస్, దోరెపల్లి శంకర్ పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాల్లో సీపీఐది 99 ఏళ్ల ప్రస్థానం

మునగాల : దేశంలో 99 ఏళ్లుగా సీపీఐ పార్టీ పేద ప్రజలు, కార్మిక, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం నిత్యం కృషి చేస్తున్నదని పార్టీ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ అన్నారు. సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నిజాం నవాబుకు వ్యతిరేకంగా భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటాలు చేసి నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సీతారాం, మామిడి చిన్న రాములు, జక్కుల వీరశేఖర్, సారెడ్డి రాఘవ రెడ్డి, శివ, పున్నయ్య, వెంకన్న, శ్రీను, వెంకటేశ్, రవి, సతీశ్, విజయ్ పాల్గొన్నారు.

బొడ్రాయిబజార్ : ధర్మభిక్షం భవన్ వద్ద సీపీఐ జెండా ఆవిష్కరిస్తున్న పార్టీ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు

తమ్మరలో సీపీఐ జెండా ఆవిష్కరణ

కోదాడ రూరల్ : పట్టణ పరిధి తమ్మరలో సీపీఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు, మాతంగి ప్రసాద్, గోసు నగేశ్, పోతురాజు సత్యనారాయణ, బొల్లు ప్రసాద్, గొట్టిముక్కల కోటినారాయణ, కె. కోటేశ్వరావు, రామకృష్ణ, గాంధీ, దిబ్బయ్య, బాలు, సుందరయ్య, రాంబాబు పాల్గొన్నారు.

చిలుకూరులో..

చిలుకూరు : సీపీఐ ఆవిర్భావ వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు సాహెబ్ అలీ, చేపూరి కొండలు, చిలువేరు ఆంజనేయులు, సిరాపురపు శ్రీను, రాము, సత్యం, జాని, వెంకటి పాల్గొన్నారు.

మఠంపల్లిలో..

మఠంపల్లి : సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మఠంపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి అమరారపు పున్నయ్య, సీనియర్ నాయకులు దాశరథి రామకృష్ణ, సన్నిగుండల జాన్, కంటు మట్టయ్య, వల్లపు దాసు రామయ్య పాల్గొన్నారు.

నేరేడుచర్ల : సీపీఐ వ్యవస్థాపక దినోత్సవాన్ని పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ధనుంజయనాయుడు, శ్రీనివాస్‌రావు, సింహాద్రి, శ్రీనివాస్‌రెడ్డి, పున్నయ్య పాల్గొన్నారు.

చిలుకూరు పీహెచ్‌సీలో పండ్లు పంపిణీ చేస్తున్న సీపీఐ నాయకులు

గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి, డిసెంబర్ 26 : గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు దాయం విక్రమ్‌రెడ్డిని ఆయన నివాసంలో ఎమ్మెల్యే మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలు సమస్యలను విక్రమ్‌రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. ఎస్సీ కొత్త కాలనీలో 32 కేవీ విద్యుత్ లైన్ వెళ్తుండడంతో సమస్యను విన్నవించగా ఎమ్మెల్యే సంబంధిత విద్యుత్ శాఖ డీఈతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, మండలాధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, గ్రామ శాఖ అధ్యక్షుడు సగ్గం నర్సయ్య, రేతినేని శ్రీనివాస్, ఓరుగంటి సత్యనారాయణ, దాయం ఝాన్సీరెడ్డి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు తప్పెట్ల శంకర్, పులిగుజ్జ నర్సయ్య, మురుగుండ్ల వీరయ్య, పులిగుజ్జ యాకయ్య పాల్గొన్నారు.



తిరుమలగిరిలో లయన్స్ క్లబ్ వైద్య శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

వైద్య శిబిరం అభినందనీయం..

తిరుమలగిరి : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించటం హర్షనీయం అని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్‌వీఆర్ ఆస్పత్రిచే నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ శారద, జోన్ చైర్మన్ వెంకటేశ్వర్లు, మంద పద్మారెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, సురేశ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, మండలాధ్యక్షుడు నరేశ్, వైద్యులు డాక్టర్ మధన్‌కుమార్, అఖిల్ పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నేరేడుచర్ల, డిసెంబర్ 26 : నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలో పలువురు పేదలకు మంగళవారం బియ్యం, నిత్యావసర వస్తువులను పంపిణీ చేసినట్లు క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ యడవెల్లి సత్యనారాయణరెడ్డి సహకారంతో బియ్యం పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు దశరథ, కొణతం సీతారామ్‌రెడ్డి, బట్టు మధు, కాంత్రి, సత్యనారాయణరెడ్డి, రామస్వామి, సత్యనారాయణ, సూర్యనారాయణరెడ్డి, రంగారెడ్డి, లక్ష్మారెడ్డి, సైదులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేదలకు బియ్యం పంపిణీ చేసిన లయన్స్ క్లబ్ సభ్యులు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నాగారం, డిసెంబర్ 26 : మండలంలోని వివిధ గ్రామాలకు బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ మహేంద్రకుమార్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌లో విలేకరులతో ఆయన మాట్లాడూతూ.. బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మండల పరిధిలోని 33/11 కేవీ నాగారం, వర్ధమానుకోట, మాచిరెడ్డిపల్లి, నాగారం, పేరబోయిన గూడెం, నరసింహులగూడెం, నాగారం బంగ్లా, 33/11 కేవీ ఫణిగిరి సబ్ స్టేషన్‌లో ఈటూరు, మామిడిపల్లి, ఫణిగిరి, అనంతారం గ్రామాల్లో మరమ్మత్తుల కారణంగా అంతరాయం ఏర్పడనున్నట్లు పేర్కొన్నారు.

'రేషన్ కార్డుదారులు ఈకేవైసీ చేసుకోవాలి'

నూతనకల్, డిసెంబర్ 26 : రేషన్ కార్డుదారులు ఈ కేవైసీ అనుసంధానం చేసుకునేలా రేషన్ డీలర్లు చూడాలని తాసీల్దార్ శ్రీనివాస్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్ కార్డులో ఉన్న లబ్ధిదారులందరూ తప్పనిసరిగా ఈ కేవైసీ చేసుకోవాలన్నారు. దాంతో పాటు రేషన్ డీలర్లు సకాలంలో డీడీ కట్టి నిత్యావసర సరుకులు ప్రజలకు అందించాలని పేర్కొన్నారు.

నేడు ఎన్‌సీఎల్‌లో రక్తదాన శిబిరం

మఠంపల్లి, డిసెంబర్ 26 : మఠంపల్లి మండలంలోని ఎన్‌సీఎల్ సిమెంట్స్ పరిశ్రమలోని ఆర్‌ఆర్‌ఎం ఆస్పత్రిలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు పరిశ్రమ ప్రెసిడెంట్ చక్రధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. యువకులు, ఉద్యోగులు రక్తదానం చేయాలని కోరారు.

వివిధ కేసుల్లో జరిమానాలు

హుజూర్‌నగర్, డిసెంబర్ 26 : ట్రాఫిక్ రూల్స్ అతిక్రమణ, మద్యం సేవించి వాహనాలు నడుపడం లాంటి 60 కేసుల్లో రూ.70,500 జరిమానా విధిస్తూ జూనియర్ సివిల్ జడ్జీ మారుతీ ప్రసాద్ మంగళవారం తీర్పు వెల్లడించారు. ట్రాఫిక్ నియమాలు వాహనదారులు తప్పక పాటించాలని పోలీసులు ఈ సందర్భంగా తెలిపారు.

ఇసుక డంపులు సీజ్

సూర్యాపేట రూరల్, డిసెంబర్ 26 : మండలంలోని టేకుమట్ల, కాసరబాద్ గ్రామాల్లో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులను పోలీస్ శాఖ సహకారంతో మంగళవారం ఆర్ఐ రవి సీజ్ చేశారు. టేకుమట్ల గ్రామంలో సుమారు 900 ట్రిప్పులు ఇసుక, కాసరబాద్ గ్రామంలో 300 ట్రిప్పుల ఇసుక డంపులను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. సీజ్ చేసిన డంపులను పంచాయతీ కార్యదర్శులు స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రెవెన్యు అధికారులు , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

'రైతు బంధు నిధులు విడుదల చేయాలి'

నడిగూడెం, డిసెంబర్ 26 : రైతుల సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బుర్రి శ్రీరాములు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతు బంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఏనుగుల వీరాంజనేయులు, బెల్లంకొండ హనుమయ్య, రేఖాతిరుపయ్య, ఎస్‌కె.మస్తాన్ పాల్గొన్నారు.

'రోడ్డు మధ్యలో ఉన్న స్తంభాన్ని తొలగించాలి'

మునగాల, డిసెంబర్ 26 : మండల కేంద్రం నుంచి కీతవారిగూడెం గ్రామానికి చేపట్టిన రోడ్డు నిర్మాణంలో రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించకుండా రోడ్డు వేశారని సీపీఎం నాయకులు ఆరోపించారు. మంగళవారం రోడ్డు మధ్యలో ఉన్న స్తంభాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

రేపటి నుంచి ప్రజా పాలన గ్రామ సభలు

- ఐదు పథకాలకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

ఆత్మకూర్.ఎస్, డిసెంబర్ 26 : సంక్షేమ పథకాల అమలులో భాగంగా గురువారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహించనున్నది. ఈ గ్రామ సభల్లో ఐదు సంక్షేమ పథకాల కోసం అధికారులు దరఖాస్తులు స్వీకరించనున్నారు. మండలవ్యాప్త గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించేందుకు తాసీల్దార్, ఎంపీడీఓ రెండు టీమ్‌లుగా సమావేశాలు నిర్వహించనున్నారు. సమావేశాల్లో గృహలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, మహాలక్ష్మి పథకాలకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. లబ్ధిదారుల నుంచి దరఖాస్తులతో పాటు అర్హత పత్రాలను స్వీకరించనున్నారు. మండలంలో ఈ 28న బోరింగ్ తండా, కొత్తతండా, దుబ్బతండా, కావీగూడెంతండా, 29న మంగలితండా, పీపనాయక్‌తండా, రామోజీతండా, ఏపూరుతండా, 30న ఆత్మకూర్.ఎస్, తుమ్మలపెన్‌పహాడ్, నెమ్మికల్, కందగట్ల, జనవరి 2న పాతసూర్యాపేట, పాతర్లపహాడ్, ఏపూరు, కోటపహాడ్, 3న ముక్కుడుదేవులపల్లి, రామన్నగూడెం, గట్టికల్, ఏనుబాముల, 4న బొప్పారం, ఇస్తాళాపురం, మిడతనపల్లి, మక్తా కొత్తగూడెం, 5న బొట్యతండా, దాచారి, కోటినాయక్‌తండా, 6న అస్లతండ, శెట్టిగూడెం గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తాసీల్దార్ కృష్ణయ్య తెలిపారు.

గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

పాలకవీడు, డిసెంబర్ 26 : నేరేడుచర్ల గ్రంథాలయానికి సజ్జాపురం గ్రామానికి చెందిన కాశీయాదవ్ రూ.30 వేల విలువ గల పుస్తకాలు మంగళవారం అందజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన ఊరు-మన సేవా సంస్థ ఆధ్వర్యంలో సజ్జాపురం గ్రామానికి చెందిన యరగొర్ల సైదులు సహకారంతో పోటీ పరీక్షా పుస్తకాలను అందజేసినట్లు తెలిపారు. ఉద్యోగార్థులు పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేరేడుచర్ల గ్రంథాలయంలో పుస్తకాలను అందజేస్తున్న కాశీయాదవ్

వాసవిమాతకు కోటి పుష్పార్చన

బొడ్రాయిబజార్, డిసెంబర్ 26 : లోక కల్యాణార్థం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 102 వాసవిమాత దేవాలయాల్లో వాసవి మాతకు కోటి పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఈగా వెంకటేశ్వర్లు, వైశ్య గురు సేవా సమితి రాష్ట్ర కోశాధికారి ఈగా దయాకర్ తెలిపారు. సోమవారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాసవిమాత దేవాలయంలో వైశ్య గురు, కర్ణాటక రాష్ట్ర హల్దీపూర్ పీఠాధిపతి వామనాశ్రమ మహా స్వామిజీ చేతుల మీదుగా వాసవిమాతకు లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి స్వామిజీ ఆధ్యాత్మిక ప్రవచనాలు చేసి ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు శింగిరి కొండ సురేందర్, కోశాధికారి పోలా రాధాకృష్ణ, పూజారి అన్నవజ్జల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

వాసవిమాతకు లక్ష పుష్పార్చన చేస్తున్న వామానాశ్రమ మహా స్వామిజీ

ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు సైదులు

మోతె, డిసెంబర్ 26 : గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇండ్లకు పెండింగ్ బిలుల్లు వెంటనే చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వాటికి నేటి వరకు బిల్లులు రాకపోవడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గోపాల్‌రెడ్డి, మల్లయ్య, సత్యనారాయణ, బానోతు లచ్చిరాం, పద్మ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సైదులు

భక్తి శ్రద్ధలతో తిరుప్పావై సేవాకాలం

బొడ్రాయిబజార్, డిసెంబర్ 26 : జిల్లా వ్యాప్తంగా ధనుర్మాస మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో మహిళా భక్తులు తెల్లవారుజామునే స్వామి వారి సన్నిధికి చేరుకుని తిరుప్పావై సేవాకాలం చేస్తూ తన్మయత్వం పొందారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

హుజూర్‌నగర్ : బూరుగడ్డలో పూజలో పాల్గొన్న భక్తులు

బూరుగడ్డలో ప్రత్యేక పూజలు

హుజూర్‌నగర్ రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల ఆదివరహలక్ష్మి నరసింహ వేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాసం పురస్కరించుకుని గోదా అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ లక్ష్మణ్‌రావు, ఆలయ చైర్మన్ సైదులు, ధర్మకర్తలు కుసేల్, కిట్టయ్య పాల్గొన్నారు.

వేంకటేశ్వరుడికి అష్టాదశ పాదపద్మారాధన

మేళ్లచెర్వు : ధనుర్మాసోత్సవాల్లో భాగంగా స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి అష్టాదశ పాదపద్మారాధన పూజలను వేద మంత్రాల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడులో రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి, కల్మల్‌చెర్వులోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయాల్లో ధనుర్మాసోత్సవాలు కొనసాగాయి. మహిళలు పెద్ద సంఖ్యలో పూజలు నిర్వహించారు.

ఉండ్రుగొండలో సుదర్శన నృసింహ హోమం

చివ్వెంల, డిసెంబర్ 26 : మండలంలోని ఉండ్రుగొండ గిరి దుర్గంలో వెలసిన లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాస పౌర్ణమిని పురస్కరించుకుని స్వామి వారికి సుదర్శన హోమంను అత్యంత వైభవంగా నిర్వహించారు. రుత్విక్కులు శ్రీమాన్ విష్ణుచరణాచార్యులు, ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


ఉండ్రుగొండ లక్ష్మీనృసింహ ఆలయంలో హోమం చేస్తున్న అర్చకులు

క్రైస్తవులకు దుస్తుల పంపిణీ

గరిడేపల్లి, డిసెంబర్ 26 : మండలంలోని కల్మల్‌చెర్వు గ్రామానికి చెందిన పగడాల శ్రీనివాస్, సుజాత దంపతులు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని రూ.1.5 లక్షల విలువ చేసే దుస్తులను గ్రామంలోని క్రీస్తు సంఘం చర్చిలో సోమవారం రాత్రి 200 మంది పేద క్రైస్తవులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తన తల్లిదండ్రులైన పగడాల పాపయ్య, సరోజనమ్మ జ్ఞాపకార్థం 15 ఏండ్లుగా పేదలకు దుస్తులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో క్రీస్తు సంఘం రాష్ట్ర డైరెక్టర్ అబ్రహం, నేరేడుచర్ల ఏఎస్ఐ అమరవరపు సైదులు, మిర్యాలగూడ ఏరియా డైరెక్టర్ లాజర్, చర్చి పాస్టర్ మత్తయి, ప్రేమ్‌కుమార్, ప్రవీణ్, వెంకటయ్య, చిన్న అబ్రహం, జీవన్ సాగర్, కాటయ్య పాల్గొన్నారు.

కల్మల్‌చెర్వులో పేదలకు దుస్తులు అందజేస్తున్న శ్రీనివాస్ దంపతులు

శ్రీరాముడి అక్షింతలు వితరణ

మఠంపల్లి, డిసెంబర్ 26 : శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అయోధ్య నుంచి మండల కేంద్రానికి వచ్చిన శ్రీరాముడి అక్షింతలకు మంగళవారం వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని అన్ని గ్రామాలకు అక్షింతలను వితరణ చేశారు. కార్యక్రమంలో హిందూ కమిటీ సభ్యులు కండె వెంకటేశ్వర్లు, బొగ్గవరపు రాధాకృష్ణయ్య, శ్రీకృష్ణాచారి, గుర్రం మట్టారెడ్డి, కుక్కడపు కాంతారావు, గుండా కోటేశ్వర్‌రావు, శివ, సైదులు, పిండిప్రోలు రామచంద్రయ్య పాల్గొన్నారు.

మఠంపల్లి : శ్రీరాముని అక్షింతలతో ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు

నేరేడుచర్లలో అక్షింతల కళాశాల శోభాయాత్ర

నేరేడుచర్ల : అయోధ్య అక్షింతల కళశాల శోభాయాత్రను నేరేడుచర్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వేద పండితులు నెమ్మాని వెంకటరమణ, ఉగ్రదండి శివప్రసాద్ శర్మ కృష్ణారావు కళశాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక శివాలయం నుంచి పుర వీధుల్లో సన్నాయి, కోలాటాలు, డీజే చప్పుళ్లతో శ్రీరామ జపం చేస్తూ ఊరేగింపు నిర్వహించారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

కోదాడ రూరల్, డిసెంబర్ 26 : పట్టణ పరిధి హుజూర్‌నగర్ రోడ్డులోని అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం ఆలయ కమిటీ అధ్వర్యంలో పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సాయంత్రం మాలధారులు అగ్నిగుండ ప్రవేశం చేశారు. కార్యక్రమంలో దాతలు దంతాల నాగయ్య, దమయంతి, దంతాల శ్రీనివాస్ దంపతులు, కౌన్సిలర్ కల్లూరి పద్మజా, దేవాలయ కార్యదర్శి చల్లా రామూర్తి, డైరెక్టర్లు పాల్గొన్నారు.


కోదాడ రూరల్ : పడిపూజలో పాల్గొన్న మాలధారులు

అన్నదానం

కోదాడటౌన్ : పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో గల అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని దాతల చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభింపజేశారు. కార్యక్రమంలో చిలక లక్ష్మి, కిరణ్‌కుమార్, విశ్వ సౌజన్య, పొట్టుముత్తు విదయసాగర్, భారతి, ఆలయ కమిటీ అధ్యక్షుడు జూకురి అంజయ్య, సెక్రటరీ కోట తిరుపయ్య, కమిటీ సభ్యులు హనుమంతరావు, కృష్ణమూర్తి, సత్యం, చారి, వంశీకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా దత్త జయంతి

హుజూర్‌నగర్, డిసెంబర్ 26 : హుజూర్‌నగర్‌లోని సాయిబాబా ఆలయంలో మంగళవారం దత్త జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామివారికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అన్నమయ్య భజన బృందంచే ఏర్పాటు చేసిన గాన కచేరి ఆకట్టుకున్నది. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ సెక్రటరీ ఓరుగంటి నాగేశ్వర్‌రావు, కమిటీ సభ్యులు శేఖర్, ఆకుల రాము, సైదారత్నం, గుండా రమేశ్, గోపయ్య, అప్పారావు, రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి, రజని, పద్మ పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో సాయినాథుడు

కాళేశ్వరం జలాలను విడుదల చేయాలి

- సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్‌కుమార్

నూతనకల్, డిసెంబర్ 26 : యాసంగి పంటల సాగుకు ఎస్సారెస్పీ కాల్వల ద్వారా కాళేశ్వరం జలాలను విడుదల చేసి చెరువులు, కుంటలు నింపాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలోని గునగంటి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలు ఉద్యమ బాట పడుతారని తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు జాజుల సామేల్, గంట నాగయ్య, రంగారెడ్డి, శంకర్, కిరణ్, వెంకన్న, సంజీవరెడ్డి, ఉమేశ్, లింగయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

FLAT FOR SALE
★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-314383-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తుంగతుర్తి : 9182777638